క్లుప్తంగా

ప్రభుత్వ సలహాదారుకు విద్యార్థి సంఘాల వినతి



బాలానగర్: జేఎన్‌టీయూహెచ్ విద్యార్థి సంఘాల ప్రతినిధి బృందం తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ విభాగం పరిస్థితి, ఇతర విషయాల గురించి చర్చించారు. చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసుల అవినీతిని వివరించారు. ఇద్దరు డైరెక్టర్లు చేస్తున్న తప్పిదాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో డా. శాడగొండ కరుణాకర్ రెడ్డి, తేజ, జవ్వాజి దిలీప్, రాహుల్ నాయక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ కల్యాణం

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని మెట్రో గ్రౌండ్ వద్ద గల రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఏకాంత్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాబు, నాగేష్‌గౌడ్, సాయి, యువజన కాంగ్రెస్ సభ్యులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మూసాపేట: జనతానగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ భీమలింగప్ప తెలిపారు. బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కేపీహెచ్‌బీ కాలనీ, 15వ ఫేజ్, కైత్లాపూర్, శ్రీరామ్ కాలనీ, రాఘవేంద్ర బస్తీలలో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కేపీహెచ్‌బీకాలనీ 4వ ఫేజ్, 15వ ఫేజ్ తదితర ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోళ్లు!

మూతలు పగిలి ఉండటంతో పొంచి ఉన్న ప్రమాదం

ఆల్విన్‌కాలనీ: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ మూతలు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్, ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2, ఆస్‌బెస్టాస్ కాలనీ, ఎల్లమ్మబండ, తులసినగర్ తదితర కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పగిలిపోయి అత్యంత ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. అసలే వర్షాకాలం. చిన్నపాటి చినుకు రాలితే కాంక్రీట్ మైదానంగా ఉన్న కాలనీలలో వర్షపు నీరు వరదలై పారుతుంటుంది. ఎక్కడ ఏ మ్యాన్‌హోల్ మూత నోరు తెరుచుకుని ఉందో కూడా తెలియని పరిస్థితి. మ్యాన్‌హోల్ మూతలు పగిలిపోయి ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు, చిన్నారులు రాత్రి వేళల్లో అటుగా వెళ్లాలంటేనే జంకుతున్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పగిలిపోయిన చోట మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయాలని ఆయా కాలనీల ప్రజలు వేడుకుంటున్నారు.



బాగ్ అమీర్ బాలాంజనేయ దేవాలయం సమీపంలో పగిలిన డ్రైనేజీ మ్యాన్‌హోల్



సుమిత్రనగర్‌లో కుంగిపోయిన మ్యాన్‌హోల్



ఆల్విన్‌కాలనీలో..

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

కూకట్‌పల్లి: టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ జన్మదిన వేడుకలను కార్యకర్తలు మంగళవారం నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గాదె శివ చౌదరి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీలో పేదవారికి, జీహెచ్ఎంసీలో పనిచేసే కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆల్విన్‌కాలనీలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, టీపీసీసీ సెక్రటరీ గాలి బాలాజీ, అవనిగడ్డ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నితీష్ గౌడ్, జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ జ్యోతి, బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

మోతీనగర్: బండి రమేష్ జన్మదిన వేడుకలు అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్‌లో ఘనంగా జరిగాయి. దేవరింటి మస్తాన్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశబూరు. కార్యక్రమంలో భారతమ్మ, రవీందర్, ఇమ్రాన్, రంగారావు, అహ్మద్, వెంకటేష్, కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం

మోతీనగర్: బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని కార్పొరేటర్ సబిహా బేగం అన్నారు. మంగళవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన బీసీ హక్కుల ధర్నా కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం జరగాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశా రు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, కేజీపీ బీసీ సెల్ అధ్యక్షులు నాగుల సత్యం, కందాడి రాంరెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, యోగి రాజు, డానియల్, బాబా, లక్ష్మి, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీసీ ధర్నాకు తరలిన నాయకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: మహిళలకు 33 శాతం, బీసీలకు 42 శాతం చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్వహించిన ధర్నాకు నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మంగళవారం ఇందిరా పార్కు ధర్నాకు కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు మేకల హరినాథ్, పిట్ల రాజు, మక్కాల సత్యనారాయణ, బాల్‌రాజు, నాగేష్, మట్టి శ్రీను, రాజుగౌడ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, నాయకులు

రోడ్డు పనులకు శంకుస్థాపన

బాలానగర్: డివిజన్ పరిధిలోని అక్షయ ఎన్‌క్లేవ్‌లో రూ.43 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అక్షయ్ ఎన్‌క్లేవ్ నాయకులు దిడి ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గారావు, జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణ, వర్కు ఇన్‌స్పెక్టర్ బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

- పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ
- 92 ఆలయాలకు రూ.30.61 లక్షల చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు

ఆల్విన్‌కాలనీ: బోనాలను వైభవంగా జరుపుకోవాలని, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. 92 దేవాలయాలకు మంజూరైన రూ.30.61 లక్షలకు సంబంధించిన చెక్కులను మంగళవారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాడవాడలా బోనాల వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలనే నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయ్యేలా కృషి చేశానని తెలిపారు. కార్యక్రమంలో ఈఓ సత్యనారాయణ, కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయాల కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

మూసాపేట: మూసాపేటలో బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబూరావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, నాయకులు జిల్లా గోపాల్, ఎల్లేష్, సప్పిడి శ్రీనివాస్, భాస్కర్‌రావు, వెంకటేష్, కృష్ణ, మన్మథరావు, జానకిరామ్, సుశీల్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్యాడ్‌లు, పుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్ శిరీష బాబూరావు

డీసీకి శుభాకాంక్షల వెల్లువ



కూకట్‌పల్లి: మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఇస్లావత్ నాయక్‌ని స్థానిక సర్కిల్ హెల్త్ అండ్ శానిటేషన్ ఉద్యోగులు మంగళవారం మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘ అధ్యక్షుడు చిరునీలం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మూసాపేట మెడికల్ అధికారి డా. కార్తిక్, శానిటేషన్ సూపర్‌వైజర్ సమీల్, సర్కిల్ జవాన్‌లు యాదగిరి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.